www.aksharadarbar.com

శుక్రవారం 29, మార్చి 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :51 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

పార్టీలో కష్టపడినవారికి సముచిత స్థానం..

- ఇప్పటికే పలువురికి నామినేటెడ్ పదవులు ఇచ్చాం
- సీఈసీ సమావేశంలో రేవంత్ రెడ్డి

02

కొత్త తరం నాయకత్వాన్ని తయారు చేస్తాం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

04

కలకలం

శరవేగంగా మారుతున్న రాజకీయ సమీకరణాలు

- సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కేకే, ఆయన కూతురు విజయలక్ష్మి
- కడియం, కావ్యతో కాంగ్రెస్ ముఖ్య నేతల భేటీ
- నేడో రేపో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్న కావ్య
- పార్టీ మారేది లేదన్న మాలోతు కవిత
- ఎన్నికల వేళ బీఆర్ఎస్ కు బిగ్ షాక్ లు
- త్వరలో బీఆర్ఎస్ ను వీడేందుకు సిద్ధమవుతున్న మరికొందరు
- పార్టీ మారుతున్న నేతల పట్ల ప్రజల ఈసడింపు
- బీఆర్ఎస్ అభ్యర్థిత్వం కోసం తెరపైకి పెద్ది స్వప్న, తాటికొండ తదితరుల పేర్లు
- కాంగ్రెస్ అభ్యర్థిగా కావ్య బరిలోకి దిగే అవకాశం

02

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారుతున్నాయి. రాత్రికి రాత్రే పార్టీ ఫిరాయింపులు జోరందుకున్నాయి. ఆయా ప్రధాన రాజకీయ పార్టీల్లోని నేతల్లో ఎవరు ఏ క్షణాన ఏ పార్టీలో ఉంటారో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. పదవులు లేకుండా ఉండలేమనే రీతిలో నేతల తీరు కనపడుతోంది. అధికారం, ఆర్థిక, అంగబలాలతో రాజకీయాలను ఇట్టే మార్చేస్తున్నారు. పార్టీ కండువాలను మార్చేస్తున్నరాజకీయ నాయకుల తీరును ప్రజలు ఈసడించుకుంటున్నారు. తాజాగా బీఆర్ఎస్ ను వీడిన ఆ పార్టీ సెక్రటరీ జనరల్ కె.కేశవరావు, ఆయన కూతురైన హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి శుక్రవారం హైదరాబాద్ లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

వీరిద్దరూ శనివారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారు. ఇదే సమయంలో స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, ఆయన కూతురు కడియం కావ్య బీఆర్ఎస్ ను వీడటం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించింది. ప్రధానంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అధిష్టానం తమ పార్టీ అభ్యర్థినిగా కడియం కావ్యను ప్రకటించిన తర్వాత ఆమె తాను పోటీ నుంచి విరమించుకుంటున్నట్లు పేర్కొనటమే కాకుండా బీఆర్ఎస్ పార్టీపై ఆరోపణలు చేయడం రాజకీయంగా కలకలం సృష్టించింది. తండ్రి, కూతుర్లు ఇద్దరు కాంగ్రెస్ పార్టీలో చేరడానికే బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ దీపాదాస్ మున్షి, ఆ పార్టీ నేతలు మల్లు రవి, సంపత్ కుమార్ తదితరులు కడియం శ్రీహరి, కావ్యతో బేటీ అయ్యారు. నేడో రేపో కావ్య కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిసింది. ఆమెను వరంగల్ లోక్ సభ స్థానం నుంచి బరిలో నింపేందుకు కాంగ్రెస్ అడుగులు వేస్తున్నట్లు సమాచారం. కొంత కాలంగా బీఆర్ఎస్ నాయకత్వంపై అసంతృప్తితో ఉన్న నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డిని కలవడం చర్చనీయాంశమైంది. **- అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి**

పట్టా ఉంది.. పర్మిషన్ లేదు..

- జాతీయ రహదారి పక్కనే నిర్మాణం
- అంతా మున్సిపల్ పెద్దల కనుసన్నల్లోనే..
- అధికారులంతా తెలుసంటున్న నిర్మాణదారుడు
- రెండు సార్లు నోటీసులు ఇచ్చాం, ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లాం : టౌన్ ప్లానింగ్ అధికారి వివరణ

04

జకోటియా కాంప్లెక్స్ లో భారీ అగ్నిప్రమాదం

03

- షార్ట్ సర్క్యూట్ తో చెలరేగిన మంటలు
- అస్వస్థతకు గురైన సీఐ, గాయపడిన హోంగార్డ్
- రూ.3కోట్లకు పైగా నష్టం
- ఘటనా స్థలాన్ని సందర్శించిన మంత్రి సురేఖ

- సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన కేకే, ఆయన కూతురు విజయలక్ష్మి
- కడియం, కావ్యతో కాంగ్రెస్ ముఖ్య నేతల భేటి
- నేడో రేపో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్న కావ్య
- పార్టీ మారేది లేదన్న మాలోతు కవిత
- ఎన్నికల వేళ బీఆర్ఎస్ కు బిగ్ షాక్ లు
- త్వరలో బీఆర్ఎస్ ను వీడేందుకు సిద్ధమవుతున్న మరికొందరు
- పార్టీ మారుతున్న నేతల పట్ల ప్రజల ఈసడింపు
- బీఆర్ఎస్ అభ్యర్థిత్వం కోసం తెరపైకి పెద్ది స్వప్న, తాటికొండ పేర్లు
- కాంగ్రెస్ అభ్యర్థిగా కావ్య బరిలోకి..

కలకలం..

శరవేగంగా మారుతున్నరాజకీయ సమీకరణాలు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధిః లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ సమీకరణాలు శర వేగంగా మారుతున్నాయి. రాత్రికి రాత్రే పార్టీ ఫిరాయింపులు జోరందుకున్నాయి. ఆయా ప్రధాన రాజకీయ పార్టీల్లోని నేతల్లో ఎవరు ఏ క్షణాన ఏ పార్టీలో ఉంటారో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. పదవులు లేకుండా ఉండలేమనే రీతిలో నేతల తీరు కనపడుతోంది. అధికారం, ఆర్థిక, అంగ బలాలతో రాజకీయాలను ఇట్టే మార్చేస్తున్నారు. పార్టీ కండువాలను మార్చేస్తున్న రాజకీయ నాయకుల తీరును ప్రజలు ఈసడించు కుంటున్నారు. తాజాగా బీఆర్ఎస్ ను వీడిన ఆ పార్టీ సెక్రటరీ జనరల్ కె.కేశవరావు, ఆయన కూతురైన హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి శుక్రవారం హైదరాబాద్ లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వీరిద్దరు శనివారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారు. ఇదే సమయంలో స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, ఆయన కూతురు కడియం కావ్య బీఆర్ఎస్ ను వీడటం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించింది. ప్రధానంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అదిష్టానం తమ పార్టీ అభ్యర్థినిగా కడియం కావ్యను ప్రకటించిన తర్వాత ఆమె తాను పోటీ నుంచి విరమించుకుంటున్నట్లు పేర్కొనటమే కాకుండా బీఆర్ఎస్ పార్టీపై ఆరోపణలు చేయడం రాజకీయంగా కలకలం సృష్టించింది. తండ్రి కూతుర్లు ఇద్దరు కాంగ్రెస్ పార్టీలో చేరడానికే బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జి దీపాదాస్ మున్షి, ఆ పార్టీ నేతలు మల్లు రవి, సంపత్ కుమార్ తదితరులు కడియం శ్రీహరి, కావ్యతో బేటి అయ్యారు. నేడో రేపో కావ్య కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిసింది. ఆమెను వరంగల్ లోక్ సభ స్థానం నుంచి బరిలో నింపేందుకు కాంగ్రెస్ అడుగులు వేస్తున్నట్లు సమాచారం. కొంత కాలంగా బీఆర్ఎస్ నాయకత్వంపై అసంతృప్తితో ఉన్న నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డిని కలవడం చర్చనీయమైంది.

అవకాశాలు కల్పించిన పార్టీని వీడారు

గులాబి దళం కడియం శ్రీహరిని ఎమ్మెల్సీ చేసి ఉప ముఖ్యమంత్రిని చేసింది. నవంబర్ 30న జరిగిన ఎన్నికల్లో స్టేషన్ ఘన్ పూర్ సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యను కాదని శ్రీహరికి టికెట్ ఇచ్చి గెలిపించింది. అంతేకాకుండా పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన కూతురు కావ్యకు వరంగల్ టికెట్ ప్రకటించింది. ఈ టికెట్ కోసం ఆర్థికంగా బలంగా, చరిష్మా ఉన్న ఆరూరి రమేష్ కాదని కావ్యను టికెట్ కేటాయించింది. టికెట్ రాదనే భావనతో ఆరూరి భాజపాలో చేరి టికెట్ దక్కించుకున్నాడు. పార్టీలో సీనియర్ నేతగా, పెద్దగా కేకేకు గుర్తింపు ఇచ్చింది. సెక్రటరీ జనరల్ హోదాను కట్టబెట్టింది. హైదరాబాద్ మేయర్ పదవికి ఎంతో పోటీ ఉన్నప్పటికీ కేకే కూతురు విజయలక్ష్మిని పార్టీ మేయర్ ను చేసింది. ఇంతా చేసినా ఒక సారి పార్టీ అధికారంలోకి రాకపోయినంత మాత్రానా అధికారంలో ఉన్న పక్షంలో మారడం విస్మయానికి గురిచేస్తున్నది. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి బీఆర్ఎస్ లోని ముఖ్య నేతలు మరికొందరు కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. కడియం కావ్య వరంగల్ లోకసభ స్థానం నుంచి అభ్యర్థిగా తాను తప్పుకుంటున్నట్లు ప్రకటించడమే కాకుండా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన నేపథ్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ మాలోతు కవిత కూడా కారు దిగాలనే ఆలోచన ఉన్నట్లు ప్రచారం జరిగింది. శుక్రవారం ఈ ప్రచారాన్ని ఎంపీ కవిత తోసిపుచ్చారు. గులాబి దళపతి కేసీఆర్ మార్గదర్శకంలో మానుకోటలో గులాబి జెండా ఎగురవేస్తామని, ఎంపీ ఎన్నికల బరి నుంచి తాను తప్పుకుంటున్నట్లు వస్తున్న వార్తలో వాస్తవం లేదని ప్రకటించారు.

బీఆర్ఎస్ అభ్యర్థిత్వంపై చర్చ

బీఆర్ఎస్ అభ్యర్థిగా కావ్య పేరు ప్రకటించినప్పటికి ఆమె పోటీకి నిరాకరించి కాంగ్రెస్ తీర్థం తీసుకోనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి బరిలో దింపడం కోసం మరో అభ్యర్థి కోసం కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి భార్య పెద్ది స్వప్న పేరు వరంగల్ లోక్ సభ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థినిగా తెరపైకి వచ్చింది. మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య స్టేషన్ ఘనపురం నియోజకవర్గం నుంచి ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అదిష్టానం తనకు ఆసెంబ్లీ టికెట్ ఇవ్వకపోవడంతో అప్పటి నుంచి పార్టీకి దూరంగా ఉంటున్నారు. ఆయన ఇటీవల బీఆర్ఎస్ కు రాజీనామా చేస్తున్నట్లు కూడా ప్రకటించారు. ఆ తర్వాత సీఎం రేవంత్ రెడ్డిని కలిసారు. తాజాగా రాజయ్య పేరు కూడా వరంగల్ ఎంపీ స్థానానికి వినిపిస్తుండగా పార్టీ అదిష్టానం నిర్ణయం ఎలా ఉండబోతోంది అనే చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ ముఖ్య నేతలు రాజయ్యను కలిసే ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలిసింది. ప్రజాశాంతి పార్టీలో ఉన్న సినీ నటుడు, మాజీ మంత్రి బాబు మోహన్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, మాజీ కార్పొరేటర్లు బోడ డిన్న, జోరిక రమేష్ పేర్లు వరంగల్ లోక సభ స్థానానికి అభ్యర్థిత్వం కోసం బీఆర్ఎస్ నుంచి వినపడుతున్నాయి.

కడియం కలిసిన కాంగ్రెస్ నేతలు

కాంగ్రెస్ లో చేరడానికి రంగం సిద్ధం చేసుకున్న కేకే, కడియంతో ఆ పార్టీ నేతలు వేర్వేరుగా కలిసి చర్చలు జరిపారు. ముందుగా శుక్రవారం ఉదయం 9.45 నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేకే వెళ్లి దాదాపు గంట సేపు చర్చలు జరిపారు. రాజకీయ పరమైన అంశాలపై వారు మాట్లాడుకున్నట్లు తెలిసింది. మరోవైపు కడియం శ్రీహరి, కావ్య తో కాంగ్రెస్ నేతలు భేటీ అయ్యారు. హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జీ దీపాదాస్ మున్షీ, నేతలు రోహిత్ చౌదరీ, విష్ణునాథ్, మల్లు రవి, సంపత్ కుమార్, హైదరాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి ఆయనతో సమావేశమయ్యారు. కాంగ్రెస్ లో చేరే అంశంపై కడియంతో చర్చలు జరిపారు. కావ్య నేడో రేపో కాంగ్రెస్ చేరడానికి రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఆమెను వరంగల్ లోక సభ స్థానం నుంచి తమ పార్టీ కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కే. కేశవరావు

పార్టీలో కష్టపడినవారికి సముచిత స్థానం..

- ఇప్పటికే పలువురికి నామినేటెడ్ పదవులు ఇచ్చాం
- సీఈసీ సమావేశంలో రేవంత్ రెడ్డి

అక్షర దర్బార్, హైదరాబా : పార్టీలో కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. సీఈసీ సమావే శం గాంధీభవన్ లో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడిన వారికి కచ్చితంగా గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికే కొందరికి నామినేటెడ్ పదవులు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. వివిధ కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమించామన్నారు. రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు, సలహాదారులు, నా మినేటెడ్ పోస్టులలో పదవులు పొందిన వారిని అభినందిస్తూ తీర్మానం చేశారు. ఏప్రిల్ 6న సాయంత్రం తుక్కుగూడలోని రాజీవ్ గాంధీ ప్రాం గణంలో జనజాతర సభ విజయవంతానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఏఐసీసీ మ్యానిఫెస్టోలో ఉన్న 5 న్యాయ్ గ్యా రంటీల ప్రచారాన్ని విస్తృతం చేస్తూ, కేంద్రంలో తెలంగాణ కు సంబంధించిన పెండింగ్ పనులపై మ్యానిఫెస్టోలో చేర్చాలని నిర్ణయించారు. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చైర్మన్ గా గల మ్యానిఫెస్టో కమిటీకి ఏ మైనా సలహాలు ఉంటే ఇవ్వవచ్చని చెప్పారు. అసెంబ్లీ, పార్లమెంట్ ని యోజకవర్గ ఇన్చార్జీలను నియమించి ప్రచార కార్యక్రమాలను వేగ వంతం చేయాలని సూచించారు. దేశంలో తెలంగాణ మోడల్ పాలన బాగుందని పార్టీ జాతీయ నాయకత్వం కితాబు ఇవ్వడం మనకు గర్వకారణమన్నారు. ప్రజల్లో మంచి స్పందన ఉంది, రాష్ట్రంలో మెజారిటీ సీట్లు గెలవాల్సిందేనని స్పష్టం చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నేత అరూరి రమేష్

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

కార్యకర్తల సమావేశంలో బీజేపీ నేత అరూరి రమేష్

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : లోకసభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. బూత్ అధ్యక్షులు, కార్యకర్తల సమావేశం శుక్రవారం భూపాలపల్లి జిల్లాలో జరిగింది. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ వరంగల్ అభ్యర్థిగా అధిష్టానం నా పేరును ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. ఓరుగల్లుపై కాషాయ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తనను గెలిపించి వరంగల్ సీటును ప్రధాని మోడీకి కానుకగా ఇవ్వాలన్నారు. రేపటి మన తెలంగాణ భవితను మార్చబోయేది ఈ గెలుపేనని తెలిపారు. ఈ గెలుపు ప్రజల విజయంగా, కార్యకర్తల కృషిగా చరిత్రలో నిలుస్తుందన్నారు. భూపాలపల్లిని గ్రోత్ కారిడార్ గా చేసి వాణిజ్యపరంగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. అలాగే ఓపెన్ కాస్ట్ నిర్వాసితులకు నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో సభాధ్యక్షుడు మోరే రవీందర్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నిశీధర్ రెడ్డి, ప్రబారి మురలీధర్ గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తి రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగపురి రాజమౌళి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపన్న, చదువు రామచంద్రా రెడ్డి, కన్నం యుగదీశ్వర్, పార్లమెంటు కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాదరావు, నర్సంపేట్ ప్రబారి చందుపట్ల సత్యపాల్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బట్టు రవి తదితరులు పాల్గొన్నారు.

తాడిచెర్ల పీఏసీఎస్ వైస్ చైర్మన్ పై

వీగిన అవిశ్వాసం

అక్షర దర్బార్, మల్హార్ : తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావుపై బొమ్మ రమేష్ రెడ్డి తోపాటు కొందరు డైరెక్టర్లు ఇచ్చిన అవిశ్వాస తీర్మానం వీగిపోయినట్లు జిల్లా అధికారి శైలజ పేర్కొన్నారు. గురువారం అవిశ్వాస తీర్మాన సమావేశానికి సభ్యులు గైర్హాజర్ కావడంతో ప్రస్తుత వైస్ చైర్మన్ ప్రకాష్ రావు పూర్తి స్థాయిలో బాధ్యతలు నిర్వర్తించనున్నట్లుగా డీసీవో ప్రకటించారు. అనంతరం మల్కా ప్రకాష్ రావు మాట్లాడుతూ తాడిచెర్ల పీఏసీఎస్ ను నాలుగేళ్లలో అవినీతి సొసైటీగా మార్చిన ఘనత చైర్మన్ చెప్యాల రామారావుదేనని ఆరోపించారు. సొసైటీని ఎలాంటి అభివృద్ధి చేయకపోగా అవినితికి పాల్పడి సస్పెండయిన రామారావు తోపాటు పలువు డైరెక్టర్లను పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అభినందించడం దేనికి నిదర్శనమో చెప్పాలన్నారు. తాను కాంగ్రెస్ పార్టీకి అమ్ముడు పోయానని మాట్లాడటం సరికాదని, పార్టీలు మారడం మీ తరువాతే ఎవరైనా అని విమర్శించారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతి రావు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, తాడిచర్ల గ్రామ అధ్యక్షుడు కేసారపు చెంద్రయ్య, ఇందారపు చెంద్రయ్య, ఇందారపు ప్రభాకర్, బొబ్బిలి రాజు, రాగం రమేష్, సంగెం రమేష్, బానోతు సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వైస్ చైర్మన్ ప్రకాష్ రావు

వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ

- తెలుగు రాష్ట్రాల్లో రూ.4.50 కోట్లు వసూలు
- బాధితుల్లో చనిపోయిన ఓ అదనపు ఎస్పీ కుటుంబం
- చీటింగ్ ముఠాలో ఒకరి అరెస్ట్
- రూ.25 లక్షల నగలు, డాక్యుమెంట్లు స్వాధీనం
- 8 మంది పరార్
- వివరాలు వెల్లడించిన హనుమకొండ ఏసీపీ

ఉద్యోగాలు ఇప్పిస్తామని

ఘరానా మోసం

అక్షర దర్బార్, హనుమకొండ: తెలుగు రాష్ట్రాల్లో గ్రూపు-1 జాబ్స్ ఇప్పిస్తామని అమాయక ప్రజలను మోసం చేస్తూ అధిక మొత్తంలో డబ్బు వసూలు చేసిన ముఠాలోని ఓ సభ్యుడిని హనుమకొండ సుబేదారి పోలీసులు అరెస్టు చేశారు. విచారణలో ఈ ముఠాలోని సభ్యులను గుర్తించటంతో పాటు ఎవరెవరి నుంచి ఎంత డబ్బును నిందితులు వసూలు చేశారనేది తెలుసుకున్నారు. అరెస్ట్ అయిన నిందితుడి ఇంట్లో రూ.25 లక్షల విలువ చేసే బంగారం నగలు, భూముల డాక్యుమెంట్లు, నగదును స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం సుబేదారి పోలీస్ స్టేషన్ లో హనుమకొండ ఏసీపీ కొత్త దేవేందర్ రెడ్డి మీడియా సమావేశంలో తెలుగు రాష్ట్రాల్లో మోసాలకు పాల్పడిన చీటింగ్ ముఠా దందాను వెల్లడించారు. వరంగల్ పిన్నవారి వీధికి చెందిన కొత్త వీరేశం ప్రస్తుతం సికింద్రాబాద్ వెస్ట్ మారేడుపల్లిలోని అశ్వినీకాలనీలో ఉంటున్నాడు. ప్రభుత్వ ఉన్నతాధికారుల వద్ద పైరవీలు చేస్తున్న ఆయన తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు. తన ఒక్కడి వల్ల అనుకున్నది సాధ్యం కాదని తన కొడుకు గోపీనాథ్ మిత్రుడైన గూడూరు పవన్ కుమార్, పవన్ కుమార్ భార్య గూడూరు వెంకట పద్మజతో కలిసి ఒక ముఠాగా ఏర్పడ్డారు. వీరికి తెలిసిన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో కొందరు రాజకీయ ప్రముఖులు, పోలీస్ అధికారులతో తమకు పరిచయం ఉన్నట్లు ప్రజలకు చెప్పుకున్నారు. ముఠాలోని సభ్యుల్లో ఒకరైన గూడూరు పవన్ కుమార్ మామ బొమ్మన రఘునందన్ రావు ప్రతిమ హాస్పిటల్ లో డాక్టర్ గా పనిచేస్తున్నాడు. పవన్ కుమార్ డాక్టర్ బోయినపల్లి రవీందర్ రావును వీరేశంకు పరిచయం చేశాడు. బోయినపల్లి రవీందర్రావుకు ప్రతిమ మెడికల్ కళాశాల యజమాని శ్రీనివాసరావుతో బంధుత్వం, సాన్నిహిత్యం ఉంది. శ్రీనివాసరావు గత ప్రభుత్వంలో పోలీస్ అధికారులకు అత్యంత సన్నిహితుడని, అతనితో ఏమైనా పనులు చేయించుకోవచ్చని రవీందర్ రావును పరిచయం చేశాడు.

రూ.4.50 కోట్లు వసూళ్లు

ప్రభుత్వ శాఖల్లో మాకు తెలిసిన ఉన్నతాధికారులు ఉన్నారని ముఠా సభ్యులు ప్రచారం చేసుకున్నారు. దీంతో ఎవరినైనా నమ్మించి మోసం చేసి డబ్బులను సంపాదించవచ్చని అనుకున్నారు. చాలా డబ్బు ఉన్న వారిని పరిచయం చేసుకొని మోసం చేయాలనే ఉద్దేశంతో వాళ్లకు ప్రభుత్వ శాఖల్లో ఏదైనా ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి నమ్మించారు. పవన్ కుమార్ కు బంధువైన ఉటుకూరు శ్రీనివాసరావు అడ్వకేట్ లీగల్ గా తమకు సహకరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయ పార్టీలతో మంచి సంబంధాలు కలిగిన బుచ్చిబాబు అలియాస్ బుచ్చయ్య ఉద్యోగాలు ఇప్పించడంలో సహకరిస్తున్నారని తెలిపారు. ఇలా బాధితుల నుంచి రూ .4.50 కోట్ల డబ్బు వసూలు చేశారు. ఇవాళ హనుమకొండ ఆదాలత్ జంక్షన్ వద్ద అనుమానాస్పదంగా కనిపించిన కొత్త వీరేశంను అదుపులోకి తీసుకున్న సుబేదారి పోలీసులు విచారణ జరపగా ముఠా వ్యవహారం వెలుగులోకి వచ్చింది. నిందితుడు వీరేశం ఇంట్లో పోలీసులు రూ.25 లక్షల నగలు, డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా పోలీస్ శాఖలో అదనపు ఎస్పీగా పని చేసి చనిపోయిన భాస్కరరావు భార్య శ్రీదేవి కొడుకుకు ఏపీపీఎస్సీ ద్వారా గ్రూప్ - 1 ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ.2.50 కోట్ల డబ్బు తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

పరారీలో 8 మంది

ఇలా పలువురు వద్ద రూ. కోట్ల డబ్బు వసూలు చేసిన ముఠాలోని వీరేశంను అరెస్టు చేయగా ఎనిమిది మంది పరారీ లో ఉన్నట్లు ఏసీపీ దేవేందర్ రెడ్డి చెప్పారు. ఈ ఎనిమిది మందిలో పవన్ కుమార్, పద్మజ, కొత్త గోపీనాథ్, ఉట్కూరు శ్రీనివాసరావు, బుచ్చిబాబు, బోయినపల్లి రవీందర్రావు, కొత్త అరుంధతి, కొత్త పూజిత ఉన్నట్లు ఆయన ప్రకటించారు. ముఠాలోని గూడూరు పవన్ కుమార్, పద్మజ హైదరాబాద్ నాగోల్ లోని రాక్ టౌన్ కాలనీ, కొత్త గోపీనాథ్ వరంగల్ పిన్నవారి వీధి, ఉటుకూరు శ్రీనివాసరావు ఖమ్మం, బుచ్చిబాబు ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలం, బోయినపల్లి రవీందర్రావు వరంగల్ జిల్లా నర్సంపేట, కొత్త అరుంధతి, పూజిత వరంగల్ పిన్నవారివీధికి చెందినవారని ఏసీపీ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

డబ్బులు లేకనే

ఐదుసార్లు ఓడిపోయా

మాజీ గవర్నర్, బీజేపీ నేత తమిళిసై

అక్షర దర్బార్, చెన్నై: డబ్బులు లేకనే ఐదు సార్లు ఓడిపోయానేని తెలంగాణ మాజీ గవర్నర్ తమిళసై వ్యాఖ్యానించారు. గవర్నర్ పదవికి రాజీనామా చేసి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వెళ్లిన ఆమె బీజేపీ నుంచి సౌత్ చెన్నై స్థానానికి బరిలో నిలిచారు. ఇంటింటికి వెళ్లి ఓట్లు అడుగుతూ విజయం కోసం ఆమె కృషి చేస్తున్నారు. డబ్బులు లేకపోవడంతోనే లోక్సభ ఎన్నికల్లో పోటీ చేయట్లేదన్న మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలను తమిళి సై సౌందర రాజన్ సమర్థించారు. అదే సమయంలో డబ్బులు లేకనే తాను ఐదు సార్లు ఓడిన విషయాన్ని గుర్తు చేశారు.

అక్షర దర్బార్, దుగ్గొండి : నాచినపల్లి గ్రామానికి చెందిన తిరుమల్ కుమార్ చారి- శ్వేత దంపతుల వివాహ వేడుకలకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

జకోటియా షాపింగ్ కాంప్లెక్స్ లో

భారీ అగ్నిప్రమాదం

- షార్ట్ సర్క్యూట్ తో చెలరేగిన మంటలు
- అస్వస్థతకు గురైన సీఐ, గాయపడిన హోంగార్డ్
- రూ.3కోట్లకు పైగా నష్టం
- ఘటనా స్థలాన్ని సందర్శించిన మంత్రి సురేఖ

కాంప్లెక్స్ లో చెలరేగుతున్న మంటలు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : వరంగల్ పోచమ్మమైదాన్ జంక్షన్ లోని జకోటియా షాపింగ్ కాంప్లెక్స్ లో గురువారం రాత్రి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ నుంచి ఒక్కసారిగా పెద్ద శబ్దం వచ్చింది. ఏమైందో అని తెలుసుకునే లోపే కాంప్లెక్స్ లోని పైఅంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయని ఎస్బీఐ లైఫ్ ఇన్సురెన్స్ డివిజనల్ మేనేజర్ అనిల్ కుమార్ తెలిపారు. కార్యాలయంలోని ఏసీల నుంచి మంటలు చెలరేగడంతో ఆర్పే ప్రయత్నం చేసి విఫలమయ్యామని ఆయన పేర్కొన్నారు. దీంతో భయాందోళనకు గురై అంతా బయటకు పరుగులు పెట్టామని వివరించారు. చూస్తుండగానే మంటలు కాంప్లెక్స్ లోని స్టార్ హెల్త్ ఇన్సురెన్స్ ఆఫీసు, బే లీఫ్ హోటల్, రిలయన్స్ డిజిటల్, వీ కన్వెన్షన్ హాల్లోకి వ్యాపించాయి. ఫైర్ సిబ్బంది అర్ధరాత్రి వరకు కష్టపడి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ క్రమంలో సహాయక చర్యలు చేపడుతుండగా మట్టెవాడ సీఐ గోపీ అస్వస్థతకు గురయ్యారు. హోంగార్డు గిరి గాయపడ్డాడు. వీరిని ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. కాగా, ఘటనా స్థలాన్ని మంత్రి కొండా సురేఖ సందర్శించి అధికారులకు సూచనలు చేశారు. దాదాపు రూ.3కోట్లకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. అర్ధరాత్రి తర్వాత మంటలు అదుపులోకి వచ్చినప్పటికి శుక్రవారం ఉదయం మళ్లీ మంటల వ్యాప్తి ప్రారంభం కావడంతో ఫైర్ సిబ్బంది వెంటనే మంటలను ఆర్పివేశారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

కొత్త తరం నాయకత్వాన్ని తయారు చేస్తాం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

అక్షర దర్బార్, హైదరాబాద్ : కొత్త తరం నాయకత్వాన్ని తయారు చేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. లోక్ సభ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీని నేతలు వీడుతుండటంతో ఆయన శుక్రవారం ఇంట్రెస్టింగ్ ట్వీట్ చేశారు. 'అసాధ్యం అనుకున్న తెలంగాణను సాధించిన ధీశాలి మన కేసీఆర్. అలాంటి ధీరుడిని కొన్ని కష్టాలు, ద్రోహపు ఎత్తు గడలు దెబ్బ తీయాలనుకునే రాజకీయ బేహారులకు ప్రజలే జవాబు చెప్తారు. నికార్సైన కొత్తతరం నాయకత్వాన్ని తయారు చేస్తా' అని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

నేడు నీటి సరఫరా బంద్

అక్షర దర్బార్, హనుమకొండ: నయింనగర్ నాలా వద్ద ఇంటర్ కనెక్షన్ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో పబ్లిక్ గార్డెన్ ఏరియా, గుడిబండల్ ప్రాంతం, కొత్తూరు, మచిలీబజార్, పద్మాక్షికాలనీ, యాదవనగర్, విద్యారణ్యపురి, హసన్ పర్తి, భీమారం, చింతగట్టు, ముచ్చర్ల, పలివెల్పుల, వంగపహాడ్, గుండ్లసింగారం, పైడిపల్లి, గోపాలపురం, కేయూసీ జంక్షన్ ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండదని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఈఈ బీఎల్ శ్రీనివాస రావు తెలిపారు. ప్రజలు సహకరించాలని ఈఈ కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ప్యాకేజీ స్టార్.. కడియం..

- కాంగ్రెస్ ప్యాకేజీ మాట్లాడుకున్న శ్రీహరి
- ఆయనవి అవకాశవాద రాజకీయాలు..
- తక్షణమే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి..
- అభ్యర్థిత్వం ప్రకటించాక పార్టీ మారిన చరిత్ర కడియందే..
- ఆయన కోసం చాలా మంది నాయకుల్ని కోల్పోయాం..
- కడియంపై బీఆర్ఎస్ నాయకుల ఫైర్
- శ్రీహరి దిష్టిబొమ్మ దహనం

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి :

కడియం రాజీనామా మా తమకు ఆశ్చర్యం కలిగించిందని బీఆర్ఎస్ నేతలు అన్నారు. తెలంగాణ వాదానికి కట్టుబడి ఉంటానని అంటేనే ఆయనను పార్టీలోకి ఆహ్వానించామని తెలిపారు. ఆయన కోసం చాలా మంది నేతలను పార్టీ కోల్పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పార్టీ వీడుతుండటంపై గులాబీ నేతలు మండిపడ్డారు. ప్యాకేజీలు మాట్లాడుకుని కడియం అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆయన వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. హనుమకొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్రెడ్డి, నన్నపునేని నరేందర్, గండ్ర వెంకటరమణ రెడ్డి, చల్ల ధర్మారెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పాల్గొన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్లో ఎన్నో పదవులు అనుభవించిన కడియం శ్రీహరి కష్టకాలంలో పార్టీకి అండగా ఉండకుండా చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కావ్యకు అభ్యర్థిత్వం ప్రకటించాక పార్టీ మారిన చరిత్ర ఆ కుటుంబానికే దక్కుతుందని విమర్శించారు. ఆయన

కడియం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

కారణంగా భారత రాష్ట్ర సమితి చాలా మంది నాయకులను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కడియం శ్రీహరి పార్టీ లో ఉండనంత మాత్రాన వచ్చిన నష్టమేమి లేదని, ఎంతోమంది నాయకులు, కార్యకర్తలు పార్టీకి అండగా ఉంటారని అన్నారు. కానీ కడియంతో సహా పార్టీ మారి వచ్చే నేతలతో కాంగ్రెస్ జాగ్రత్తగా ఉండాలని బీఆర్ఎస్ నాయకులు సూచించారు. మాదిగల ఎదుగుదలను శ్రీహరి అడ్డుకున్నారని ఆరోపించారు. మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కడియం శ్రీహరి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ఆయన ఏ పార్టీలో ఉన్నా కార్యకర్తలను అణచివేసేవారని గుర్తుచేశారు. ఆయన రాజీనామా ఆశ్చర్యం కలిగించిందన్నారు సిట్టింగ్ఎమ్మెల్యేను కాదని కేసీఆర్కే షష్టన్నూర్టీటు ఇచ్చారని, ఎంతో మంది వ్యతిరేకించినా కడియం కుమార్తెకు ఎంపీ టికెట్ఇచ్చినా దారుణ నిర్ణయం తీసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు సార్లు ఎమ్మెల్సీ పదవి, డిప్యూటీ సీఎం పదవులు కట్టబెట్టినామని పేర్కొన్నారు. తక్షణమే ఎమ్మెల్యే పదవికి కడియం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. టీడీపీలో పనిచేసినప్పుడు ఆ పార్టీ అధినేత చంద్రబాబును బ్లాక్ మెయిల్ చేసి అనేక పదవులు అనుభవించారని గుర్తుచేశారు. ఎదుగుతున్న దళిత నాయకులపై కుట్రలు చేసి, చాడీలు చెప్పిన నీచమైన చరిత్ర అంటూ విమర్శించారు. ఆయన గత అహంకారపూరిత చర్యలు మరిచి తెలంగాణ కోసం నేను, కేటీఆర్, పెద్ది నిస్వార్థంతో పార్టీలోకి ఆహ్వానించామన్నారు. బీఆర్ఎస్లోకి రాగానే నీ స్వార్థానికి విజయరామారావు, రాగమళ్ళ పరమేశ్వర్, దొమ్మాటి సాంబయ్య, పసునూరి దయాకర్, అరూరి రమేష్ బలైపోయారని విమర్శించారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అన్ని పదవులు అనుభవించి అధికారం కోల్పోగానే ద్రోహం చేసిన చరిత్ర కడియం శ్రీహరిదంటూ విమర్శించారు. నీతి నిజాయితీ అంటూ సూక్తులు చెప్పడం కడియం ఇప్పటికైనా మానేయాలన్నారు. సమావేశంలో రాష్ట్ర నేతలు నాగుర్ల వెంకటేశ్వర్లు, జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, మర్రి యాదవరెడ్డి, సురేందర్ రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మైనారిటీ నేత నయీమొద్దీన్ అధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద కడియం దిష్టి బొమ్మను దహనం చేశారు.

ఘర్ వాపస్‌కు నిర్ణయం

- అవసరమైతే ఎంపీ పదవికి రాజీనామా
- రాజ్యసభ ఎంపీ కేశవరావు

అక్షర దర్బార్, హైదరాబాద్: తాను ఘర్ వాపస్ కావాలని నిర్ణయించుకున్నానని రాజ్యసభ ఎంపీ కే.కేశవరావు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమైన ఆయన శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. తెలంగాణలో బీఆర్ఎస్ కష్టకాలంలో ఉంటే, దేశంలో కాంగ్రెస్ కష్టకాలంలో ఉందని కే.కేశవరావు పేర్కొన్నారు. అందుకే హస్తం పార్టీలోకి వెళ్తున్నానని వెల్లడించారు. ఢిల్లీ పెద్దలతో సంప్రదింపులు జరుపుతున్నామని, అతి త్వరలో తన కుమార్తె మేయర్ విజయలక్ష్మీతో కలిసి సొంతగూటికి చేరుతున్నట్లు తెలిపారు. అవసరమైతే తన రాజ్యసభ సభ్యత్వానికీ రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే గతంలోనే రాజకీయాల నుంచి తప్పుకోవాలని చూశానని, కొందరి సలహాతో ఇంకా పొలిటికల్ లీడర్ గా ఉన్నానని చెప్పారు. ప్రస్తుత రాజకీయాలు కొంత వరకు భ్రష్టు పట్టాయన్న ఆయన,

కాంగ్రెస్ పార్టీ గొప్ప పార్టీ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర పునర్ నిర్మాణం కోసం గతంలో టీఆర్ఎస్ (ప్రస్తుత బీఆర్ఎస్)లో చేరానన్న కేకే, తన 13 ఏళ్ల తీర్థయాత్ర చేశాక ఇంటికి వెళ్లినట్లు కాంగ్రెస్ కు వెళుతున్నానని వివరించారు. ఘర్ వాపసీకి డిసైడ్ అయ్యానని, ఇదే అంశం కేసీఆర్ ను కలిసి చెబితే, కొద్దిరోజులు ఆగాల్సింది అన్నారని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో ఇండియా కూటమిలో చేరాలని కేసీఆర్ కు సలహా ఇచ్చానని చెప్పారు.

పట్టా ఉంది.. పర్మిషన్ లేదు..

- జాతీయ రహదారి పక్కనే అక్రమ నిర్మాణం
- అంతా మున్సిపల్ పెద్దల కనుసన్నల్లోనే..
- అధికారులంతా తెలుసంటున్న నిర్మాణదారుడు
- రెండు సార్లు నోటీసులు ఇచ్చాం, ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లాం : టౌన్ ప్లానింగ్ అధికారి వివరణ

నర్సంపేట,అక్షర దర్బార్ : పట్టణంలో అక్రమ నిర్మాణాలు అడ్డు అదుపు లేకుండా జరుగుతున్నాయి. దృష్టి సారించాల్సిన అధికారులు దూరంలో ఉండడంతో అక్రమ నిర్మాణదారులు అమ్యామ్యాలు సమర్పించి ఎంచక్కా నిర్మాణం చేస్తున్నారు. పైగా అధికారులు వస్తే ఏమైతది మా అంటే అన్ అథరైజ్డ్ నిర్మాణం అని నోటీసులు ఇచ్చి వెళ్తారు అనే మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు.

జాతీయ రహదారి పక్కనే నిర్మాణం

నర్సంపేట-మహబూబాబాద్ జాతీయ రహదారిని ఆనుకుని అనుమతి లేకుండా ఫంక్షన్ హాల్ నిర్మాణం చేస్తున్నారు. మొదట్లో ఓ కేసు మూలంగా నిర్మాణం అగగా పుర పెద్దలు కలుగజేసుకుని రాజీ కుదిర్చినట్లు సమాచారం.. నిర్మాణ స్థలంలో కొంతమేర పుర పెద్దల్లో ఒకరికి విక్రయించినట్లు సమాచారం. దీంతో అనుమతి లేకుండానే నిర్మాణాన్ని పూర్తి చేస్తున్నారు..

కూల్చివేతలు జరుగుతాయా...?

పట్టణ కేంద్రంలో మాధన్న పేట రోడ్డులో ఓ నిర్మాణాన్ని అధికారులు ఆఘమేఘాల మీద అనుమతి లేదనే సాకుతో నిర్మాణ దారులు దైవ దర్శనానికి వెళ్లిన సమయంలో కూల్చి వేశారు. అయితే అధికారులు అడిగిన డబ్బును ఇవ్వనందుకు ఇలా చేశారని నిర్మాణ దారులు, నిబంధనలు పాటించలేదని అధికారులు ఎవరి వాదనలు వారు వినిపించారు. అదే నిబంధన వ్యాపార సముదాయం నిర్మిస్తున్న ఓ వ్యక్తికి మాత్రం వర్తించదు కావచ్చు.

రెండు సార్లు నోటీసులు ఇచ్చాం..

ఫంక్షన్ హాల్ నిర్మాణ దారులకు రెండు సార్లు నోటీసులు ఇచ్చినట్లు టౌన్ ప్లానింగ్ అధికారి వీరస్వామి తెలిపారు. అంతేకాకుండా ఈ విషయాన్ని టాస్క్ ఫోర్స్ కమిటీ, ఆర్డీవో కృష్ణవేణి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.